RNI TITLE CODE: 16425 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము. జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంపుటి - 01 సంచిక - 361 పేజీలు - 05 వెల - 04/- ఆదివారం15 సెప్టెంబర్ 2024

# నామినేటెడ్ పదవుల భర్తీకి రంగం సిద్ధం..!



ఆంధ్ర ప్రగతి అమరావతి సెప్టెంబర్ 14: నామినేటెడ్ పదవుల భర్తీకి మళ్ళీ రంగం సిద్ధమవుతోంది. కూటమి శ్రేణులు ఎన్నాళ్ల నుంచో ఎదురుచూస్తున్న సమయం ఆసన్నమైంది. ఇక ఎవరికి ఏ పదవి అన్న ఉత్కంఠ మళ్ళీ నేతల్లో మొదటీ ఇప్పటికే నామినేటెడ్ పదవుల పందేరం పూర్తి కావాల్సి ఉన్నప్పట్టికీ వరదలు, వర్షాల నేపథ్యంలో ఈ ప్రక్రియ కాస్త వెనక్కు వెళ్ళింది. ఇప్పుడు రాష్ట్రంలో వర్షాలు, వరదలు తగ్గుముఖం పట్టడంతో కూటమి సర్కార్ నామినేటెడ్ పోస్టుల భర్తీ పై మరోసారి కసరత్తును మెదలుపెట్టింది. గతంలోనే 80 శాతం మేర పోస్టుల భర్తీ పై కసరత్తు, వడపోత పూర్తయింది. మిగిలిన కసరత్తును కూడా పూర్తి చేసి ఈ నెల ఆఖరు లోగా నామినేటెడ్ పదవుల పందేరం ప్రారంభించే యోచనలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉన్నట్లు తెలుస్తోంది.

ఇప్పటికే నియోజకవర్గ స్థాయిలో నామినేటెడ్ పదవులపై క్లారిటీ ఇచ్చిన కూటమి నేతలు, రాష్ట్ర స్థాయి పదవులపై కసరత్తు కొలిక్కి రావడంతో ఇక నామినేటెడ్ పదవుల జాతరకు తెరలేవనుంది.ఏ పార్టీకి ఎన్ని పదవులు%ఔ% ముఖ్యమైన పదవులు ఎవరికి.. మూడు పార్టీల మధ్య ఇప్పటికే ఒక అవగాహన కుదిరిన నేపథ్యంలో సాధ్యమైనంత త్వరగా ఈ ప్రక్రియను పూర్తి చేయాలని కూటమి ప్రభుత్వం భావిస్తోంది. తొలి 100 రోజుల్లోనే ఈ పోస్టులను భర్తీ చేస్తామని కూటమి అగ్రనేతలు ప్రకటించిన నేపథ్యంలో ఇప్పుడు పదవుల కోసం నేతలు ఎదురు చూస్తున్నారు.

మూడు పార్టీల మధ్య పదవుల పంపకంపై కుదిరిన ఒప్పందం ప్రకారం టీడీపీకి 60 శాతం, జనసేనకు 30 శాతం, మిగిలిన పది శాతం పదవులు బీజేపీకి దక్కుతాయని నేతలు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఇప్పుడు రాష్ట్రంలో మిగిలిన నామినేటెడ్ పోస్టులు, ఆలయాలు, ట్రస్టు బోర్డు పాలకవర్గాలపై కూటమి సర్కార్ దృష్టి పెట్టింది.

మిగతా 2లో

# మోదీ ఇంట్లో దీపజ్యోతి

## కొత్త లేగదూడ ఫోటోను షేర్ చేసి ప్రధాని





**న్యూఢిలీ ఆంధ్ర ప్రగతి సెప్టెంబర్ 14:** ప్రధాని నరేంద్ర మోడీ స్థానిక లోక్ కళ్యాణ్ మార్గ్ నివాసం సరికొత్త దీపజ్యోతిని సంతరించుకుంది. తన ఇంటికి సరికొత్త కళగా ఆవు దూడ కుటుంబ సభ్యురాలిగా వచ్చిందని, ఈ దూడకు దీపజ్యోతి అని పేరు పెట్టినట్లు మోడీ శనివారం ఎక్స్ సామాజిక మాధ్యమంలో తెలిపారు. తమ నివాసంలోని తల్లి ఆవు పండంటి దూడకు జన్మనిచ్చింది. మా కుటుంబంలో అరుదెంచిన ఆడబిడ్డగా భావించాను, పైగా ముద్దులొలికే ఈ దూడ నుదుటిన జ్యోతి గుర్తు ఉంది. అందుకే ఈ దూడకు దీపజ్యోతి పేరు పెట్టినట్లు మోడీ సందేశం వెలువరించారు. పుట్టిన దూడ ఓ బిడ్డగా ఇంటిలోపలికి రావడం, కలియతిరగడం, మోడీ ఈ దూడను ఎత్తుకుని ఉండటం వంటి లాలించడం వంటి దృశ్యాలు ఈ వీడియోలో వెల్లువెత్తాయి. దూడతో కలిసి ఇంటి ఆవరణలోని తోటలో కూడా మోడీ కలియతిరిగారు. మన వేదాలలో గోవు సర్వసుఖ ప్రదాత అనే నానుడి ఉంది. ఇది తనకే కాదు అందరికీ స్ఫూర్తిదాయకమే అవుతుందని మోడీ తమ సందేశంలో పేర్కొన్నారు. మా ఇంటికి మరో సభ్యురాలు వచ్చింది. ఇంతకు మించిన ఆనందం ఏముందని స్పందించారు. దీపజ్యోతి మెడలో పూలమాల వేయడం, లాలించడం, ఈ చిన్నారి కూడా మోడీని వీడకుండా తిరగడం ఆసక్తికరం అయింది.

# నటి జత్వానీ కేసులో ఏసీపీ, సీఐపై సస్పెన్షన్ వేటు..!

**-ఐపీఎస్‌లు కాంతిరాణా, పీఎస్ఆర్, విశాల్‌గున్నీపై చర్యలకు సిద్ధం.**

**-ఏసీపీ హనుమంతరావు, సీఐ ఎం.సత్యానారాయణరావుపై ప్రభుత్వం వేటు.**

**-జత్వానీ ఇంటరాగేషన్‌లో కీలక పాత్ర పోషించిన హనుమంతరావు**



ఆంధ్ర ప్రగతి అమరావతి సెప్టెంబర్ 14: ఏపీలో సంచలనమైన ముంబై నటి కాదంబరి జత్వానీ కేసులో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన పోలీసులపై ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. గత ప్రభుత్వ హయాంలో పనిచేసిన విజయవాడ ఏసీపీ హనుమంతరావు, ఇబ్రహీంపట్నం అప్పటి సీఐ ఎం. సత్యనారాయణరావును ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు. జత్వానీ కేసు అనంతరం హనుమంతరావు కాకినాడకు డీఎస్పీగా బదిలీ అయ్యారు.

మిగతా 2లో

# పోర్ట్‌బ్లెయిర్ పేరు శ్రీ విజయపురంగా మార్పు

# కేంద్ర నిర్ణయాన్ని స్వాగతించిన పవన్ కల్యాణ్



ఆంధ్ర ప్రగతి అమరావతి సెప్టెంబర్ 14: అండమాన్ నికోబార్ దీవుల రాజధాని పోర్ట్‌బ్లెయిర్‌ను శ్రీ విజయపురంగా మార్చాలన్న కేంద్రప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం ఆయన ట్విట్టర్‌లో పోస్ట్ చేశారు. పాశ్చాత్య దేశాల బానిసత్వ మూలాలకు, వలసవాద పాలనకు గుర్తుగా ఉన్న పేరును తీసేయడం భావితరాలపై వలసవాద విధానాల ప్రభావం పడకుండా ఉండటానికి ఉపయోగపడుతుందని భావిస్తున్నట్లు తెలిపారు. కేంద్రపాలిత ప్రాంతం, అండమాన్ నికోబార్ దీవుల రాజధాని పోర్ట్ బ్లెయిర్ పేరును 'శ్రీ విజయపురం' గా కేంద్రప్రభుత్వం మార్పు చేసింది. కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడాన్ని మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నానని పవన్ కళ్యాణ్ అన్నారు. వందల ఏళ్ల పాటు పాశ్చాత్య దేశాల బానిసత్వ మూలాలకు నిదర్శనంగా, వలసవాద పాలనకు గుర్తుగా వారు పెట్టిన పేరును తీసేస్తూ, భారతదేశం సాధించిన విజయాలకు గుర్తుగా 'శ్రీ విజయపురం' పేరు పెట్టడం ఆహ్వానించదగ్గ పరిణామమని కేంద్ర ప్రభుత్వాన్ని పవన్ కళ్యాణ్ కొనియాడారు. భావితరాలపై వలసవాద విధానాల ప్రభావం పడకుండా ఈ నిర్ణయం ఉపయోగపడుతుందని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

# రెడ్లకే ఏపీ బీజేపీ పగ్గాలు..?

ఏపీపై బీజేపీ భారీ స్కెచ్.



2లో

# వారసత్వ రాజకీయాలే పెనుశాపం

జమ్మూకశ్మీర్ ఎన్నికల ప్రచార సభలో మోదీ



4లో

# జగన్ ఐదేళ్ల పాలనే అతి పెద్ద విపత్తు...

**నాదెండ్ల మనోహర్**

**గత జగన్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ప్రజలకు ఇబ్బందులు వచ్చాయన్న నాదెండ్ల**

**ప్రజలను ఆదుకోకపోగా ప్రభుత్వంపై బురద చల్లుతున్నారని మండిపాటు**



ఆంధ్ర ప్రగతి విజయవాడ సెప్టెంబర్ 14: వైసీపీ అధినేత జగన్ పై ఏపీ పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. వరదలు, వర్షాలతో భారీ నష్టం వాటిల్లిందని, లక్షలాది మంది ప్రజలు ముంపు బారిన పడ్డారని... ఇలాంటి సమయంలో ప్రభుత్వంపై జగన్ విమర్శలు చేయడం సిగ్గుచేటని అన్నారు. ఒక మాజీ ముఖ్యమంత్రిగా క్షేత్ర స్థాయిలో ప్రజలను ఆదుకోకపోగా ప్రభుత్వంపై బురద చల్లుతున్నారని మండిపడ్డారు. జగన్ ఐదేళ్ల పాలనే రాష్ట్రానికి అతి పెద్ద విపత్తు అని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు 74 ఏళ్ల వయసులో తన అనుభవంతో విపత్తు నుంచి ప్రజలను గట్టెక్కించారని కొనియాడారు.

మిగతా 2లో

# దేశం ఏపీ వైపు చూసేలా కనెక్టివిటీ

**కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు**

**విజయవాడ-ఢిల్లీ ఇండిగో సర్వీసు ప్రారంభం**



విజయవాడ ఆంధ్ర ప్రగతి సెప్టెంబర్ 14: విజయవాడ నుంచి ఢిల్లీకి ఇండిగో సర్వీసు ప్రారంభమైంది. ఈ సర్వీసును గన్నవరం ఎయిర్ పోర్టు నుంచి కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ప్రారంభించారు.అలాగే ఎయిర్ పోర్టులో నిర్మించిన అప్రోచ్ రహదారిని ఆయన అందుబాటులోకి తీసుకొచ్చారు

మిగతా 2లో

# నామినేటెడ్ పదవుల భర్తీకి రంగం సిద్ధం.!

(మొదటి పేజీ తరువాయి)
మరోవైపు నియోజకవర్గ, జిల్లా స్థాయిలో భర్తీ చేయాల్సిన పోస్టుల పైన పూర్తి స్థాయి నివేదికను తెప్పించుకుంది. అందరికీ న్యాయం జరిగేలా ఫార్ములాను సిద్ధం చేశారు. ఐదేళ్లుగా అధికారానికి దూరంగా ఉన్న టీడీపీ నేతలు నామినేటెడ్ పదవులపై గంపెడాశలు పెట్టు-కున్నారు. ఇదే సమయంలో జనసేన, బీజేపీ నేతలు నామినేటెడ్ పోస్టులు ఆశిస్తున్న పరిస్థితి స్పష్టంగా కనిపిస్తోంది.కూటమి గెలుపుతో మూడు పార్టీల నేతలు, కార్యకర్తలు కీలకంగా పనిచేయడంతో అందరికీ ప్రాధాన్యమివ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయించారు. కూటమికి 164 మంది ఎమ్మెల్యేలు ఉండగా, నియోజకవర్గాన్ని ఓ యూనిట్‌గా తీసుకున్నారు. టీడీపీ ఎమ్మెల్యేలు ఉన్నచోట్ల 60 శాతం పదవులు పసుపు దళానికి కేటాయించాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. మిగిలిన 40 శాతంలో జనసేన నేతలకు 30 శాతం,బీజేపీకి 10 శాతం పదవులు ఇస్తారని చెబుతున్నారు. ఇక అదేవిధంగా జనసేన ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లో 60 శాతం జనసేన, 30 శాతం టీడీపీ, 10 శాతం బీజేపీ నేతలకు పదవులివ్వాలని నిర్ణయించారని సమాచారం. ఇదేవిధంగా బీజేపీ ఎమ్మెల్యేలు ఉన్న చోట ఆ పార్టీకి 50 శాతం,మిగిలిన 50 శాతం పదవుల్ని తెలుగుదేశం, జనసేన చెరిసగం తీసుకోవాలని నిర్ణయించారని సమాచారం.నియోజక వర్గ స్థాయిలోని పదవుల పంపకం పై స్పష్టత రావడంతో నేతలు, కార్యకర్తల్లో ఆశలు చిగురిస్తున్నాయి. రాష్ట్రస్థాయిలో కుదిరిన ఫార్ములాతో మూడు పార్టీల్లో కార్యకర్తలు అందరికీ సమ ప్రాధాన్యత దక్కే అవకాశాలు ఉండటంతో కూటమి శ్రేణుల్లో ఉత్సాహం వెల్లువెత్తుతోంది. సీఎం చంద్రబాబు గుజరాత్ పర్యటన ముగియగానే జిల్లా, నియోజకవర్గ స్థాయి పదవుల భర్తీపై నిర్ణయం తీసుకోవచ్చనంటున్నారు. ఇప్పటికే పదవులపై ఆశగా ఎదురుచూస్తున్న తెలుగు తమ్ముళ్లు తొలి జాబితా కోసం ఆశగా ఎదురు చూస్తున్నారు. ఇక జన సైనికులు పదేళ్లుగా అధికారం రుచిచూడలేదు. ఇప్పుడు ప్రభుత్వంలో జనసేన కీలక భాగస్వామిగా ఉండటంతో రాష్ట్రస్థాయి పదవులలో భారీ వాటా దక్కుతుందన్న ఆనందంలో ఆ పార్టీ నేతలు ఉన్నారు.ఇక రాష్ట్రవ్యాప్తంగా పది శాతం వాటా పదవులు బీజేపీకి దక్కనున్న నేపథ్యంలో ఆ పార్టీ నేతలు హ్యాపీ మూడ్ లో ఉన్నారు. తమ పార్టీ ఎమ్మెల్యేలు ఉన్నచోట సగం పదవులు దక్కడం తో పాటు మరో పది శాతం రాష్ట్ర స్థాయి పదవులు దక్కనున్న నేపథ్యంలో కమలం పార్టీలో సంతృప్తి వ్యక్తమవుతోంది. ఇదే సమయంలో ఈ నెల 25,26 తేదీల్లో రాష్ట్రస్థాయి పదవుల తొలి జాబితా ప్రకటించే అవకాశం ఉందని టీడీపీ ముఖ్య నేతలు భావిస్తున్నారు.నామినేటెడ్ పోస్టులతోపాటు ప్రముఖ పుణ్యక్షేత్రాలైన టీటీడీ, శ్రీశైలం, శ్రీకాళహస్తి, విజయవాడ కనకదుర్గ ఆలయాలకు పాలకవర్గాలను కూటమి ప్రభుత్వం త్వరలో నియమించనుంది. ఈ నెలాఖరులోగా టీటీడీ బోర్డును ప్రకటించనున్నట్లు తెలుస్తోంది. అలాగే కొన్ని కార్పొరేషన్ పోస్టులను భర్తీ చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి.

# రెడ్లకే ఏపీ బీజేపీ పగ్గాలు.?

ఆంధ్ర ప్రగతి అమరావతి సెప్టెంబర్ 14:
దక్షిణ భారత్‌లో బలం పెంచుకోవాలని భావిస్తున్న బీజేపీ ఏపీలో తన పునాదులు గట్టి చేసుకోవాలని చూస్తోందా? టీడీపీ, జనసేనతో పొత్తుపెట్టుకుని అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో విజయం సాధించినా సొంత బలం ఇంకా పెరగాలని భావిస్తోందా? ఓ కీలక సామాజిక వర్గంపై ఫోకస్ చేసి.. ఆ కులానికి చెందిన నేతలకు గాలం వేయాలని అనుకుంటోందా? అందుకోసం రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా రాయలసీమకు చెందిన ఓ కీలక నేతకు బాధ్యతలు అప్పగించబోతోందా? కమల నాథుల వ్యూహమేంటి? ఏపీపై ఆ పార్టీ స్కెచ్ ఏంటి?



ఏపీ ప్రభుత్వ భాగస్వామి బీజేపీ భవిష్యత్ రాజకీయాలకు పక్కా స్కెచ్ వేస్తోంది. రాష్ట్రంలో బలపడాలని ఆశిస్తున్న కమలనాథులు కీలకమైన రెడ్డి సామాజికవర్గంపై ఫోకస్ చేశారంటున్నారు. రాష్ట్ర రాజకీయాల్లో బలమైన ముద్ర వేయాలంటే రెడ్డిల మద్దతు అవసరమని భావిస్తున్న కాషాయదళం మాజీ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డిని రంగంలోకి దింపాలని చూస్తోందని టాక్ వినిపిస్తోంది. రాయలసీమకు చెందిన కిరణ్‌కుమార్‌రెడ్డి ఉమ్మడి రాష్ట్ర చివరి ముఖ్యమంత్రి.
రాష్ట్ర విభజన తర్వాత పదేళ్ల పాటు రాజకీయాలకు కాస్త దూరంగా వ్యవహరిస్తూ వచ్చిన కిరణ్‌కుమార్‌రెడ్డి పార్లమెంట్ ఎన్నికల ముందు బీజేపీలోకి ఎంట్రీ ఇచ్చారు. రాజంపేట నుంచి లోక్‌సభకు పోటీ చేసి స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయారు. ఒకవేళ ఆయన గెలిస్తే కేంద్ర మంత్రి అయ్యేవారని కానీ, ఫలితం వేరేలా వచ్చినందున ఆయన సేవలను పార్టీకి వాడుకోవాలని చూస్తున్నారని చెబుతున్నారు.

కిరణ్‌కుమార్‌రెడ్డి బాధ్యతలు?
ప్రస్తుతం ఏపీ బీజేపీ చీఫ్‌గా ఉన్న పురందేశ్వరి స్థానంలో కిరణ్‌కుమార్‌రెడ్డికి ఏపీ బీజేపీ చీఫ్ బాధ్యతలు అప్పగించాలని కలమనాథులు ప్లాన్ చేస్తున్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. పురందేశ్వరి పదవీకాలం త్వరలో పూర్తికానుండటం ప్రస్తుతం ఆమె ఎంపీగా ఉండటం వల్ల ప్రత్యామ్నాయంగా కిరణ్‌కుమార్‌రెడ్డికి అవకాశమివ్వాలని చూస్తున్నారని అంటున్నారు. పైగా కిరణ్‌కుమార్‌రెడ్డి సొంత సామాజికవర్గాన్ని ఆకట్టుకోవాలని ఇప్పటికే ప్లాన్ చేస్తున్న బీజేపీ కిరణ్‌కు ఇష్టం లేకపోయినా పార్టీ అధ్యక్ష బాధ్యతలు అప్పగించాలనే పట్టుదల ప్రదర్శిస్తున్నట్లు చెబుతున్నారు.

# వైసీపీలో యాంకర్ శ్యామలకుకీలక పదవి.!


ఆంధ్ర ప్రగతి తాడేపల్లి సెప్టెంబర్ 14:
ఏన్నికల్లో ఘోర పరాభవం తర్వాత.. బౌన్స్‌బ్యాక్ అయ్యేందుకు జగన్ ఆచీతూచీ అడుగులు వేస్తున్నారు. ఇప్పటికే జిల్లా అధ్యక్షులను మార్చిన జగన్.. సలహాదారులుగా కూడా కీలక వ్యక్తులకు బాధ్యతలు అప్పగించారు.ఇప్పుడు మరిన్ని మార్పులకు సిద్దం అయ్యారు. వైసీపీ అధికార ప్రతినిధుల జాబితాను జగన్ రిలీజ్ చేసారు. నలుగురు అధికార ప్రతినిధులను ఎంపిక చేసిన జగన్.. అందులో ఇద్దరు మహిళలకు స్థానం కల్పించారు. యాంకర్ శ్యామలకు కీలక బాధ్యతలు అప్పగించారు. మాజీ మంత్రి రోజాతో సమానంగా యాంకర్ శ్యామలకు పదవి దక్కింది.
అధికార ప్రతినిధుల జాబితాలో శ్యామలతో పాటు భూమన కరుణాకర్ రెడ్డి, జూపూడి ప్రభాకర్, రోజా ఉన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి తరపున కేవలం ప్రచారానికే పరిమితం అయిన శ్యామల.. ఇప్పుడు ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చినట్లు అయింది. అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ తరపున బలంగా ప్రచారం



చేసినవారిలో శ్యామల కూడా ఒకరు. ఏయే నియోజకవర్గాల్లో వైసీపీ బ్యాలెట్ నెంబర్ ఎంతో కూడా చెప్తూ.. ఆమె సోషల్ మీడియాలో క్యాంపెయిన్ నిర్వహించారు! ఓటమి తర్వాత కూడా ఆమె పార్టీలోనే కొనసాగుతున్నారు. పిఠాపురంలో పవన్ కు వ్యతిరేకంగా శ్యామల ప్రచారం చేయడం ఆయన అభిమానులకు నచ్చలేదు. దీంతో శ్యామలను సోషల్ మీడియాలో టార్గెట్ చేశారు. వ్యక్తిగతంగా ట్రోల్ చేశారు. అయినా ఆమె వెనక్కు తగ్గలేదు. తనకు నచ్చిన పార్టీకి, వ్యక్తికి ప్రచారం చేస్తే ఇలా ట్రోల్ చేస్తారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడు ఏకంగా ఆమెను పార్టీ అధికార ప్రతినిధిగా నియమించడం సంచలనం కలిగించింది. పార్టీకోసం నేరుగా పని చేస్తే సినిమా రంగంలో అవకాశాలు కోల్పోయే అవకాశం ఉంటుంది. అదే సమయంలో విమర్శలు, ఆరోపణలు వెల్లువెత్తుతాయి. అయినా అధికార ప్రతినిధిగా బాధ్యతలు చేపట్టేందుకు ఆమె ముందుకు రావడంపై ఆశ్చర్యం వ్యక్తమవుతోంది. ఐతే అధికారం కోల్పోయిన తర్వాత వైసీపీ ఖాళీ అవుతోంది. జగన్‌కు సన్నిహితులు అని పేరు ఉన్న వారు కూడా జంప్ జిలానీ అంటున్నారు. ఇలాంటి సమయంలోనూ వైసీపీనే నమ్ముకున్నారు శ్యామల. ఐతే ఈమెకు పదవి ఇవ్వడం వెనక జగన్ భారీ సందేశం ఉందనే టాక్ నడుస్తోంది. నమ్మినవాళ్లకు పార్టీ ఎప్పుడూ అండా ఉంటుందనే మెసేజ్‌ను పార్టీ శ్రేణులకు పంపించినట్లు అవుతుందనే ఆలోచనగా కనిపిస్తోంది. దీనికితోడు.. యాంకర్ శ్యామలతో వైసీపీకి పొలిటికల్‌గా గ్లామర్ కూడా యాడ్ అయ్యే అవకాశం ఉంటుంది.

# తుంగభద్ర ప్రాజెక్ట్ ప్రమాదకర పరిస్థితిలో ఉందా.. నిపుణుల కమిటీ ఏం చెప్పింది..?

ఆంధ్ర ప్రగతి అమరావతి సెప్టెంబర్ 14:
తుంగభద్ర ప్రాజెక్ట్ ప్రమాదకర పరిస్థితిలో ఉందా? అంటే ఔననంటున్నారు నిపుణులు. 70 ఏళ్ల కింద అమర్చిన డ్యామ్ గేట్లు ఇపుడు డేంజర్ బెల్స్ మోగిస్తున్నాయి. మొత్తం డ్యాం గేట్లు మార్చకుంటే ప్రమాదాన్ని కొని తెచ్చుకున్నట్లేనని హెచ్చరిస్తున్నారు. డ్యాం గేట్లకు కాల పరిమితి ఉంటుందా? మిగతా డ్యాంల గేట్ల పరిస్థితి ఏంటి?
కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు జీవనాడిగా ఉన్న తుంగభద్ర డ్యామ్ ప్రమాదకర పరిస్థితిలో పడిపోయింది. ఆగస్టు 10న భారీ వరదలకు తుంగభద్ర క్రస్ట్‌గేటు కొట్టుకుపోవడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది.వెంటనే అప్రమత్తమైన ఏపీ-కర్ణాటక ప్రభుత్వాలు హుటాహుటిన చర్యలు చేపట్టాయి. ఇంజినీరింగ్ నిపుణుడు కన్నయ్య నాయుడు మార్గదర్శకత్వంలో తాత్కాలిక సాఫ్ట్‌లాక్ గేట్‌ను అమర్చారు. వరదనీరు వృథాగా పోకుండా అడ్డుకోగలిగారు.అయితే తుంగభద్ర గేటు ఎలా కొట్టుకుపోయింది..? మిగిలిన గేట్లు ఎంతవరకు భద్రం..? అన్న సందేహాలు తెరపైకి వచ్చాయి. దీంతో



తుంగభద్ర ప్రాజెక్ట్ పరిస్థితిపై అధ్యయనం చేసేందుకు నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ నిపుణుల కమిటీని నియమించింది. ఏకే బజాజ్ నేతృత్వంలో ఆరుగురు సభ్యుల కమిటీ తుంగభద్ర డ్యామ్‌ను ఇటీవల సందర్శించింది. మిగతా 32 గేట్ల పరిస్థితిపై అధ్యయనం చేసింది. ప్రాజెక్టును పరిశీలించిన నిపుణుల బృందం-తుంగభద్ర డ్యామ్ భద్రతకు సంబంధించిన సమగ్ర నివేదికను ప్రభుత్వానికి అందజేసింది.నిపుణుల కమిటీ నివేదికలో సంచలన విషయాలు వెలుగు చూశాయి. తుంగభద్ర డ్యాం గేట్లను మొత్తం మార్చాల్సిందేనని నిపుణుల కమిటీ అభిప్రాయపడింది. సాగునీటి ప్రాజెక్టుల గేట్ల జీవితకాలం కేవలం 45 ఏళ్లు మాత్రమేనని.. ఇప్పటికే తుంగభద్ర డ్యామ్ గేట్లను అదనంగా మరో 25 ఏళ్లు వినియోగించారని పేర్కొంది. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రాజెక్టు గేట్లకు మరమ్మతులు చేపడితే ప్రమాదాన్ని కోరి కొనితెచ్చుకున్నట్లేనని సేఫ్టీ కమటీ హెచ్చరించింది. 70 ఏళ్ల కిందట అమర్చిన 33 గేట్లను కచ్చితంగా మార్చాలని నివేదికలో స్పష్టం చేసింది.
కర్ణాటక-ఆంధ్రప్రదేశ్ సరిహద్దుల్లో హూస్పేట్ సమీపంలో తుంగభద్ర నదిపై డ్యామ్ కట్టారు. 1953లో డ్యామ్ పూర్తి చేసి అందుబాటులోకి తెచ్చారు. ఈ డ్యామ్ నీటిలో కర్ణాటకకు 138.99 టీఎంసీలు, ఆంధ్రప్రదేశ్‌కు 73.01 టీఎంసీల చొప్పున వాటా ఉంది. కానీ, ప్రస్తుతం ప్రాజెక్ట్‌లో పూడిక పేరుకుపోవడంతో 100 టీఎంసీలకు పడిపోయింది. డ్యామ్ గేట్లను మార్చడంతో పాటు పూడిక తీస్తే ప్రాజెక్టు మనుగడకు ఢోకా ఉండదని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# నటి జత్వానీ కేసులో ఏసీపీ, సీఐపై సస్పెన్షన్ వేటు..!

## -ఐపీఎస్‌లు కాంతిరాణా, పీఎస్ఆర్, విశాల్‌గున్నీపై చర్యలకు సిద్ధం.

(మొదటి పేజీ తరువాయి)
. ఆమె పోలీసు కస్టడీలో ఉండగా కాకినాడ నుంచి ప్రత్యేకంగా విజయవాడ వచ్చి ఆమెను ఇంటరాగేట్ చేశారు. దర్యాప్తు అధికారిగా ఉన్న సత్యనారాయణరావు ఎలాంటి వివరాలు లేకున్నా సరే ఉన్నతాధికారుల ఆదేశాలపై జత్వానీని అరెస్ట్ చేసినట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఇక, ఈ కేసులో అన్నీ తామై నడిపించిన ఐపీఎస్ అధికారులు పి. సీతారామాంజనేయులు, కాంతిరాణా, విశాల్‌గున్నీ తదితరులపై చర్యలకు రంగం సిద్ధమైంది.

**ఇబ్రహీంపట్నం పోలీసులకు జత్వానీ ఫిర్యాదు**
తల్లిదండ్రులు, న్యాయవాదులు పీవీజీ ఉమేశ్‌చంద్ర, పాల్‌తో కలిసి గతరాత్రి ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌కు వచ్చిన నటి జత్వానీ విజయవాడ సీపీ కాంతిరాణా, డీసీపీ విశాల్ గున్నీ, వైసీపీ నేత కుక్కల విద్యాసాగర్‌పై ఫిర్యాదు చేశారు. ఫోర్జరీ పత్రంతో తనపై తప్పుడు కేసు పెట్టి అరెస్ట్ చేసి ఇబ్బందులకు గురిచేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. విద్యాసాగర్‌తో తప్పుడు ఫిర్యాదు ఇప్పించి అప్పటికప్పుడు తమను అరెస్ట్ చేశారని, ఏ తప్పూ చేయకున్నా తమ కుంటుంబం 42 రోజులపాటు జైలులో మగ్గిందని ఆమె తన ఫిర్యాదులో ఆవేదన వ్యక్తం చేశారు. ఇందుకు కారణమైన పోలీసు అధికారులతోపాటు విద్యాసాగర్‌పైనా చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు.

# జగన్ ఐదేళ్ల పాలనే అతి పెద్ద విపత్తు...

(మొదటి పేజీ తరువాయి)
గత జగన్ ప్రభుత్వ నిర్లక్ష్యం, పాపాల వల్లే ఈరోజున ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారని నాదెండ్ల విమర్శించారు. పిఠాపురంకు వెళ్లి పది పేపర్లను చేతిలో పెట్టుకుని పెద్ద జ్ఞానిలా జగన్ హడావుడి చేశారని ఎద్దేవా చేశారు. ప్రజలను ఆదుకోవాలన్న ఆలోచన జగన్ కు ఉందా? అని ప్రశ్నించారు. మూడు నెలల కూటమి పాలన చూసి జగన్ తట్టుకోలేకపోతున్నారని అన్నారు.
ఏనాడైనా జగన్ జేబులో నుంచి లక్ష రూపాయలు సామాన్యుడికి సాయం చేశారా? అని నాదెండ్ల ప్రశ్నించారు. సీఎంగా ఉన్నప్పుడు పరదాలు కప్పుకుని ప్రజలకు కనిపించకుండా జగన్ తిరిగారని... అధికారం పోయిన తర్వాత ఇప్పుడు మళ్లీ జనాల్లోకి వచ్చారని దుయ్యబట్టారు. వైసీపీ పాలనలో విపత్తులు వచ్చినప్పుడు పవన్ కల్యాణ్ ఏనాడూ విమర్శలు చేయలేదని చెప్పారు.
నాయకుడు అంటే చంద్రబాబు, పవన్ లాగా స్పందించే మనసు ఉండాలని అన్నారు. పేపర్లు చేతిలో పెట్టుకుని ఊగిపోతే జగన్ లీడర్ అనిపించుకోలేరని చెప్పారు. చంద్రబాబు ప్రతిరోజు నాలుగు సార్లు వరదల్లో తిరిగారని... జగన్ ఏరోజైనా ప్రజల కోసం పని చేశారా? అని ప్రశ్నించారు. పేదలకు అందాల్సిన బియ్యాన్ని అక్రమంగా ఎగుమతి చేసిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని చెప్పారు.

# దేశం ఏపీ వైపు చూసేలా కనెక్టివిటీ

(మొదటి పేజీ తరువాయి)
. ఈ సందర్భంగా రామ్మోహనాయుడు నాయుడు మాట్లాడుతూ గన్నవరం ఎయిర్ పోర్టు అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి సారించామని తెలిపారు. దేశం మొత్తం ఏపీ వైపు చూసేలా కనెక్టివిటీ పెంచుతున్నామన్నారు. అక్టోబర్ 26న విజయవాడ నుంచి పుణెకు కొత్త సర్వీసును ప్రారంభిస్తామని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. సంవత్సరంలోపు గన్నవరం ఎయిర్ పోర్టు కొత్త టెర్మినల్‌ను అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పారు. దేశవ్యాప్తంగా మరో 200 ఎయిర్ పోర్టులు ఏర్పాటు చేసేందుకు ప్రయత్నం చేస్తున్నామని రామ్మోహన్ నాయుడు తెలిపారు.

# బీజేపీకి అగ్ని పరీక్షగా మారిన రెండు రాష్ట్రాల ఎన్నికలు.!


ఆంధ్ర ప్రగతి అమరావతి సెప్టెంబర్ 14:
బీజేపీకి జమ్మూ కశ్మీర్, హర్యానా రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా మారాయి. అసలే అరకొర మెజారిటీ, మిత్రపక్షాల సహకారంతో కేంద్రంలో అధికారం చేపట్టిన బీజేపీ..ఈ రెండు రాష్ట్రాల్లో ఎన్నికల్లో గెలిచి తమకు అడ్డేలేదని చాటేందుకు గట్టిగా ప్రయత్నిస్తోంది. బీజేపీకి షాక్ ఇవ్వాలని కాంగ్రెస్ కూడా అదే పనిగా కష్టపడుతోంది. జమ్మూ కశ్మీర్, హర్యానాలో మొత్తం అసెంబ్లీ స్థానాలు 90. ఇందులో మ్యాజిక్ ఫిగర్ చేరుకోవాలంటే 46సీట్లు గెలుపొందాలి. కానీ ప్రస్తుత పరిస్థితుల్లో బీజేపీకి రెండు చోట్లా ఆశలు మిణుకుమిణుకు అంటున్నాయి. హర్యానాలో వరుసగా రెండుసార్లు అధికారంలోకి వచ్చిన బీజేపీకి అక్కడ రైతు వ్యతిరేక చట్టాలు, రెజ్లర్ల ఆందోళనలు ఆ పార్టీ గెలుపోటములపై ప్రభావం చూపే అవకాశం ఉంది. దీంతో హర్యానా హస్తం ఖాతాలో చేరడం పక్కా అని కాంగ్రెస్ నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇక , జమ్మూలో కాంగ్రెస్ నేషనల్ కాన్ఫరెన్స్ తో జత కట్టగా%ో%.బీజేపీ ఒంటరిగానే బరిలోకి దిగాల్సి వచ్చింది. కాంగ్రెస్ కు అక్కడ నేషనల్ కాన్ఫరెన్స్ తోడు కావడంతో ఆ పార్టీకి గెలుపు అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. అక్కడ అంతా ఆర్టికల్ 370రద్దును వ్యతిరేకించిన వారే కావడంతో బీజేపీ..అక్కడ అధికారం చేపట్టే స్థాయిలో సీట్లు దక్కించుకోవడం కష్టమే. ఈ రెండు రాష్ట్రాల ఎన్నికల్లో ఫలితం బీజేపీకి ప్రతికూలంగా వస్తే%ో% ఆ తర్వాత జరగబోయే మహారాష్ట్ర, జార?ండ్ ఎన్నికలపై కూడా ఆ ప్రభావం పడుతుంది. అందుకే ఈ ఎన్నికల్లో బీజేపీ %-% కాంగ్రెస్ హోరాహోరీగా తలపడుతున్నాయి.

# శ్రీశైలం దేవస్థానానికి వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లండన్ సర్టిఫికెట్.!

ఆంధ్ర ప్రగతి శ్రీశైలం సెప్టెంబర్ 14:
ఆంధ్రప్రదేశ్ లోని నంద్యాల జిల్లా శ్రీశైలం మల్లన్న దేవస్థానానికి మరో అరుదైన రికార్డ్ సొంతం చేసుకుంది శ్రీశైలం ఆలయం విస్తీర్ణం అలానే ఆలయంలోని నంది విగ్రహానికి ఆలయ నిర్వాహణకు ఇంగ్లాండ్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డు లండన్ సంస్థలో స్థానం సంపాదించుకుంది ముఖ్యంగా పురాతన



పరంగా ఆధ్యాత్మికంగా సాంస్కృతి సంప్రదాయాలు ఆధ్యాత్మిక సత్యం యొక్క అత్యున్నత భాండాగారంతో కూడిన విలువలు గల సజీవ స్వరూపంగా పౌరాణిక ప్రాముఖ్యత కలిగి ఉన్నందుకు ఇంగ్లాండ్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ లో శ్రీశైలం ఆలయం నమోదు కాబడింది. దీనితో శ్రీశైలం దేవస్థానం వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డు ధ్రువీకరణ పత్రం దక్కించుకుంది. ఈ ధ్రువీకరణ పత్రాన్ని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, ఆలయ ఈవో పెద్దిరాజుకు వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ జాయింట్ సెక్రెటరీ ఉల్లాజీ ఎలియజర్ అందజేశారు.



ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
ఆదివారం15 సెప్టెంబర్ 2024

## రాయల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో ఘనంగా నిర్వహించిన హిందీభాషా దినోత్సవం.



ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 14: సెప్టెంబర్ 14 హిందీ దినోత్సవం సందర్భంగా రాయల్ పబ్లిక్ స్కూల్లో హిందీ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరెస్పండెంట్ ఇసాక్ వలి అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ అయినటువంటి యాకూబ్, హిందీ ప్రచార సమితి అధ్యక్షులు సయ్యద్ ఇస్మాయిల్ పీర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ ఇస్మాయిల్ పీర్ మాట్లాడుతూ హిందీ యొక్క ప్రాముఖ్యత గురించి హిందీ నేర్చుకోవడం వల్ల మనకు ఎన్నో రకాల జీవనోపాధి కలుగుతుందని, ఇతర భాషలు తెలియక పోయినా హిందీ భాష తెలిసిన పౌరుడు మన దేశం లో ఎ ప్రాంతం అయిన వెళ్లి తిరిగి రాగలడు అని హిందీ ప్రాముఖ్యత గురించి వివరించారు. పాఠశాల డైరెక్టర్ అయినటువంటి యాకూబ్ హిందీ జాతీయ భాష గొప్పతనం గురించి వివరించడం జరిగింది. అనంతరం ముఖ్య అతిథు రూపంలో విచ్చేసినటువంటి సయ్యద్ ఇస్మాయిల్ పీర్ కి సన్మానించారు. అనంతరం హిందీ టాలెంట్ టెస్ట్ లో విజేతలుగా నిలిచినటువంటి విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాలలోని హిందీ ఉపాధ్యాయుడు అయినటువంటి హుస్సేన్ భాష మరియు చాందిని, రిజ్వాన, సుమతి పాల్గొన్నారు.

## ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి తో సమావేశమైన ఇరిగెల సోదరులు.



ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 14:
సీనియర్ రాజకీయ నాయకులు, ఆళ్లగడ్డ జనసేన ఇంచార్జి ఇరిగెల రాంపుల్లారెడ్డి, జనసేన అధికార ప్రతినిధి ఇరిగెలసూర్యనారాయణరెడ్డిలు నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బైరెడ్డి శబరితో సమావేశం అయ్యారు. శనివారం నంద్యాల ఎంపీ శబరి కార్యాలయంలో ఇరిగెల సోదరులు నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరితో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఆళ్లగడ్డ ప్రస్తుత రాజకీయాలు, ఉమ్మడి ప్రభుత్వం చేయాల్సిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు, పనులు, త్వరలో జరగనున్న నామినేటెడ్ పోస్టుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆళ్లగడ్డ నియోజకవర్గంలో ఎంపీ ల్యాండ్స్ మంజూరు తదితరవాటిపై ఎంపీ బైరెడ్డి శబరితో ఇరిగెల సోదరులు చర్చలు జరిపినట్లు తెలుస్తోంది. ఈ సమావేశంలో చాగలమర్రి జనసేన నాయకులు జున్ను ప్రసాద్ రెడ్డి, ఇరిగెల జయేంద్రారెడ్డిలు ఉన్నారు.

## సీఎం, ఎక్సైజ్ మంత్రి చిత్రపటాలకు పాలాభిషేకం.




ఆంధ్ర ప్రగతి మహానంది సెప్టెంబర్ 14: నంద్యాల జిల్లా ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ నందు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర చిత్రపటానికి శనివారం పాలాభిషేకం నిర్వహించారు. ఎస్ ఈ బి రద్దు తో పాటు పాత ఎక్సైజ్ విధానాన్ని ఏకీకరణ చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో పాలాభిషేకం నిర్వహించినట్లు నంద్యాల ఎక్సైజ్ సీఐ విశ్వనాథరెడ్డి పేర్కొన్నారు. పాత విధానం పునరుద్ధరించడం వల్ల అధికారులకు మరియు సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు ఉండవని అందరికీ ఉపయోగకరంగా ఉండడంతో పాటు విధులు నిర్వర్తించడానికి సౌలభ్యంగా ఉంటుందన్నారు. పాలాభిషేకం సందర్భంగా అధికారులు మరియు సిబ్బంది ఎక్సైజ్ పాత విధానం అమల్లోకి రావడంతో హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ టాస్క్ ఫోర్స్ విజయ్ కుమార్ ఎస్సై శంకరయ్య సిబ్బంది మోహన్ కృష్ణ ,ఫాజిల్ బి పద్మనాభం తదితరులు పాల్గొన్నారు.

## హన్విక్ ఆలివర్ పుట్టినరోజు వేడుకలలో పాల్గొన్న ఎన్ఎండి ఫిరోజ్



ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 14:
నంద్యాల పట్టణంలోని నూనెపల్లె లో ఉన్న శ్రీ హృదయ ఇన్ హోటల్లో జరిగిన హన్విక్ ఆలివర్ మొదటి పుట్టినరోజు వేడుకల్లో నంద్యాల జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొని హన్విక్ ఆలివర్ మరిన్ని పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 15వ వార్డు టిడిపి నాయకులు నాగేశ్వరరావు అడ్వకేట్ బాబురావు 15 వార్డు టిడిపి ఇంచార్జ్ ఎబినేజర్ వేణు మిద్దె ఉసేని కేఎల్ దీపక్ రెడ్డి అలీ కామిని మల్లికార్జున ఇసుక చాంద్ గుల్లి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.





## ఆన్సర్ డైమండ్ ఎగ్జిబిషన్ ని ప్రారంభించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్

ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్14:
నంద్యాల స్థానిక సౌజన్య ఫంక్షన్ హాల్ నందు ఆన్సర్ డైమండ్ అండ్ గోల్డ్ జ్యువెలరీస్ ఎగ్జిబిషన్ ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి బిసి ఇందిరరెడ్డి నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ముఖ్య అతిథులుగా హాజరై ఎగ్జిబిషన్ ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ అన్సర్ జువెలరీస్ చాలా నాణ్యతతో నమ్మకమైన గోల్డ్ ను డైమండ్స్నను మనకు అందిస్తుందని ఈరోజు సౌజన్య ఫంక్షన్ హాల్ లో ఇంత పెద్ద ఎగ్జిబిషన్ను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని ప్రతి ఒక్కరు వచ్చి ఇక్కడ ఏర్పాటు చేసిన డిజైన్స్ ను చూడాలన్నారు . మార్కెట్ తో పోల్చుకుంటే సరసమైన ధరలకే నాణ్యతతో కూడిన బంగారు ఆభరణాలు



అందించడం అన్సర్ జువెలర్స్ ప్రత్యేకత అన్నారు. వెడ్డింగ్ సీజన్ సందర్భంగా సరికొత్త ఆఫర్లతో ఆన్సర్ జువెలరీస్ మన ముందుకు వచ్చిందని నంద్యాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మల్లికిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గంగిశెట్టి విజయ్ కుమార్ మునగాల విశ్వనాథ్ రెడ్డి మిద్దె ఉసేని కేఎల్ దీపక్ రెడ్డి బుజ్జి అలీ కామిని మల్లికార్జున






నూనెపల్లె జేపీ బ్యాంకు తిమ్మయ్య గుల్లి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## చదువు లేకపోవడం వల్లే చెంచుల వెనుకబాటుకు కారణం.

### ఐ టీ డి ఏ ను ప్రక్షాళన చేద్దాం. -చెంచులు కూడా నాగరికతను అలవరసుకోవాలి.

### -నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.

**ఆంధ్ర ప్రగతి పాములపాడు సెప్టెంబర్ 14:**
చదువు లేకపోవడం వల్లే చెంచుల ( గిరిజనుల ) వెనుకబాటుకు కారణమని, దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 వసంతాలు పూర్తి అయినా చెంచు గిరిజన కుటుంబాల్లో ఏమాత్రం మార్పు కనపడలేదని, ఐ టీ డి ఏ ను ప్రక్షాళన చేసి చెంచులకు కేటాయించిన నిధులు సక్రమంగా వినియోగం అయ్యేలా చూస్తామని, చెంచు లలో ( గిరిజనులలో ) కూడా మార్పు ఎంతో అవసరమని, ఆధునిక ప్రపంచం వైపు చెంచులు నడవాల్సిన అవసరం ఎంతైనా ఉందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, జిల్లా అభివృద్ధి కమిటీ చైర్ పర్సన్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.
శనివారం నంద్యాల జిల్లా పాములపాడు మండలం వేంపెంట చెంచుకాలనీలో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె చెంచు గిరిజనుల సమస్యలు ఇంటింటికి వెళ్లి అడిగి తెలుసుకున్నారు.



నంద్యాల జిల్లా పరిధిలోని నల్లమల అరణ్యం, మైదాన ప్రాంతాల్లో 42 చెంచు గూడెం లలో (గిరిజనులు ) చెంచులు జీవనం సాగిస్తున్నారని, చెంచుల ( గిరిజనుల ) అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధిక నిధులు ఖర్చు చేస్తున్నాయని, అయినా ఇంకా వెనుకబాటు ఎందుకని, చెంచు పిల్లలు చదువు కుంటే తమకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నిస్తారని ఆమె అభిప్రాయం పడ్డారు.
కనీస వసతులకు చెంచులు దూరంగా బ్రతకడం బాధేస్తోందని, అధిక సంతానం కూడా చెంచుల వెనుకబాటుకు ఒక కారణం అని ఎంపీ బైరెడ్డి శబరి అన్నారు. చెంచు గూడెంలలో కనీస వసతులైన మహిళలకు వ్యక్తిగత మరుగుదొడ్లు, అంతర్గత సీసీ రోడ్లు, అంగన్వాడీ కేంద్రాల్లో సేవల విస్తరణ, పక్కా గృహాలతో పాటు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత నిర్బంధ విద్య చెంచు విద్యార్థులకు అందేలా చర్యలు తీసుకుంటామని, చెంచు మహిళలు కూడా మార్పుకు సహకరించాలని, తమ బిడ్డలను చదివించుకోవాలని, ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని, పొదుపు గ్రూప్ లలో గిరిజన మహిళలు చేరి ఆర్థికంగా బలోపేతం కావాలని ఎంపీ శబరి కోరారు. చెంచు గూడెంల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కేటాయించిన నిధులు పక్కదారి పట్టిన, దుర్వినియోగం అయినా సంబంధిత ఐ టీ డి ఏ శాఖ, ఇతర ప్రభుత్వ శాఖల అధికారులపై కఠిన చర్యలు ఉంటాయాని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి హెచ్చరించారు.
అనంతరం వేంపెంటలోని హెల్త్ సెంటర్, అంగన్వాడీ సెంటర్లను ఎంపీ తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కాకరవాడ చిన్న వెంకటస్వామి. వేంపెంట మాజీ సర్పంచ్ గాండ్ల రామసుబ్బమ్మ, టెలికామ్ సలహా కమిటీ సభ్యులు కురువ రమేష్, కురువ వెంకటేశ్వర్లు, వీరాపురం శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జేజియం ప్రేయర్ టవర్ 18వ వార్షికోత్సవంలో పాల్గొన్న ఎన్ఎండి ఫిరోజ్.




ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 14:
నంద్యాల పట్టణం లోని మూలసగరంలో ఉన్న జేజియం ప్రేయర్ టవర్ చర్చి 18వ వార్షికోత్సవంలో సందర్భంగా చర్చి పాస్టర్ డేనియల్ ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ.. జేజియం ప్రేయర్ టవర్ చర్చి 18వ వార్షికోత్సవంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని . అంతా మంచి జరగాలని ఆ ఏసుప్రభు కృప అందరిపై ఉండాలని ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. అలాగే పాస్టర్లకు గాని చర్చికి వచ్చే ప్రజలకు ఎటువంటి




ఆపద వచ్చిన తెలుగుదేశం పార్టీ ముందుంటుందని మీ సమస్యలు కచ్చితంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం 18వ వార్షికోత్సవ కేకును కట్ చేసి సంబరాలను ప్రారంభించారు. అనంతరం చర్చి కమిటీ సభ్యులు ఎన్ఎండి ఫిరోజ్ ని ఘనంగా సన్మానించడం జరిగింది . అలాగే చర్చి 18 వ వార్షికోత్సవం సందర్భంగా భోజన కార్యక్రమాన్ని ఎన్ఎండి ఫిరోజ్ ప్రారంభించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కృపాకర్ 33వ వార్డు టిడిపి ఇంచార్జ్ జోసఫ్ జార్జ్ శరత్ ప్రవీణ్ , ధనరాజ్ దినకర్ మిద్దె ఉసేని కేఎల్ దీపక్ రెడ్డి అలీ కామిని మల్లికార్జున ఇసుక చాంద్ నూనెపల్లె జేపీ బ్యాంకు తిమ్మయ్య గుల్లి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆ సినిమాను చూసే..
# వివేక హత్యకు ప్లాన్ చేశారా..?

ఆంధ్రప్రభ అమరావతి సెప్టెంబర్ 14 : మీరు 2017లో రిలీజైన విశాల్ 'డిటెక్టివ్' సినిమా చూశారా? డెవిల్ గ్యాంగ్ చేసే హత్యలు, అందుకు ఫాలో అయ్యే ప్యాట్రన్ అంతా వేరేగా ఉంటుంది. హత్య తర్వాత క్లూ దొరకకుండా వారు ఏం చేయాలో అది చేస్తారు. కానీ చివరకు దొరికిపోతారు. సేమ్ టు సేమ్ అలాంటి పద్ధతినే వైఎస్ వివేకా హత్య తర్వాత అమలు చేశారా? ఇప్పుడిదే క్వశ్చన్‌ను రైజ్ చేస్తోంది టీడీపీ. మరి ఇప్పుడీ సందేహాలు ఎందుకు వస్తున్నాయి?

డెడ్లీ సైకిల్ ఆఫ్ ఎవిడెన్స్ ఎలిమినేషన్.. అంటే సాక్ష్యాల లింకులను తెంచేయడం. ఒక హత్య తర్వాత.. ఆ కేసును ఛేదించాలంటే సాక్షులే కీలకం. వారి స్టేట్‌మెంట్ ఆధారంగానే కేసు దర్యాప్తు జరుగుతుంది. వివేకా హత్య కేసును సీబీఐ దర్యాప్తు చేస్తోంది. హత్యలో పాల్గొన్న వారిని, సాక్షులను ఒక్కొక్కరిగా ఎలిమినేట్ చేస్తే కేసు ముందుకు కదలదు. ఇదే విషయాన్ని సూత్రధారులు పసిగట్టారు. చెయిన్‌లో ఉన్న లింకులను తెంచినట్టుగా సాక్షులను మాయం చేయడం వారి క్రిమినల్ విధానం. అప్పుడు పరిటాల రవి హత్య తర్వాత కూడా ఇదే ప్రొసిజర్‌ను ఫాలో అయ్యారని టాక్.

ఇంతకీ టీడీపీ నేతలకు ఈ డౌట్ ఎందుకు వచ్చింది. అవును ఇప్పుడు దాని గురించి ఓసారి చర్చించుకుందాం. నాడు జగన్ మామ గంగిరెడ్డి.. నేడు అభిషేక్ రెడ్డి అని టీడీపీ ట్వీట్ చేసింది. అభిషేక్ రెడ్డి అంటే జగన్ వాళ్ల పెదనాన్న ప్రకాశ్‌రెడ్డి మనువడు. ఆయన ఇప్పుడు హైదరాబాద్‌లోని సిటీన్యూరో హాస్పిటల్‌లో కోమాలో ఉన్నాడు. అభిషేక్ రెడ్డిని లింక్ చేస్తూ టీడీపీ చేసిన ట్వీట్ ఇప్పుడు వివాదంగా మారింది. గొడ్డలిపోటు రహస్యాలు తెలిసిన ఒక్కొక్కరి కథ విషాదాంతంగా ముగుస్తుందని టీడీపీ ఆరోపించింది. అంతే అక్కడి నుంచి టీడీపీ వైసీపీ మధ్య వివాదం షూరు అయింది. టీడీపీ ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు కూడా కొత్తగా అనుమానాలు సృష్టించేలా మాట్లాడారు. ఇంతకీ ఆయన ఏం మాట్లాడారో ఇప్పుడు చూద్దాం.



జగన్‌కు కొడుకు వరుస అయ్యే వైఎస్ అభిషేక్ రెడ్డి చావు బతుకుల్లో ఉన్నా.. ఎందుకు జగన్ పరామర్శించలేదని ప్రశ్నించారు. టీడీపీ ఆరోపణలను వైసీపీ ట్విట్టర్ వేదికగా ఖండించింది. మామకు వెన్నుపోటు పొడిచింది ఎవరో అందరికీ తెలుసు అని ట్వీట్ చేసింది. అభిషేక్ రెడ్డి ఆరోగ్యంపై ఎప్పటికప్పుడు వైఎస్ జగన్ ఆరా తీస్తున్నారని వివరించింది. ఇక వైఎస్ వివేకా హత్య కేసులో అనుమానితులుగా ఉన్న వారు ఒక్కొక్కరుగా చనిపోతున్నారు. అందులో ఒకరు కడప జిల్లా సింహాద్రిపురానికి చెందిన శ్రీనివాసులరెడ్డి. ఈయన సూసైడ్ చేసుకున్నారు. ఇదే కేసులో సాక్షిగా ఉన్న గంగాధర్ రెడ్డి అనుమానాస్పదంగా చనిపోయాడు. హత్య జరిగిన రోజు నలుగురిని చూసినట్లు సాక్ష్యం చెప్పిన వాచ్‌మెన్ రంగన్న ఆరోగ్య పరిస్థితి విషమం అంటూ ఆసుపత్రిలో చేరాడు. ఆ విషయం మీడియాలో వచ్చేసరికి అతి కష్టం మీద కోలుకున్నాడు. వివేకా హత్య రోజు జగన్ కారు నడిపి, ఆ సమాచారం విన్న డ్రైవర్ నారాయణ మరణించాడు.

ఈసీ గంగిరెడ్డి కూడా ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లో మృతిచెందాడు. అప్రూవర్ అయిన దస్తగిరి మీద కేసులు పెట్టి జైల్లోనే చంపేస్తామనే బెదిరింపులు వచ్చాయని ఆయనే చెప్పాడు. సాక్ష్యాలు చెరిపేసిన ఘటనలో వాంగ్మూలం ఇచ్చిన అభిషేక్ రెడ్డి ప్రస్తుతం ఆసుపత్రిలో ఉన్నాడు. వివేకా హత్యపై కేసు పెట్టి పోరాడుతున్న సునీతకు సోషల్ మీడియాలో ద్వారా బెదిరింపులు వస్తున్నాయి. ఆమె ప్రాణహానీ ఉందని కడప ఎస్పీతో పాటు హెూంమినిస్టర్ను కలిసి ఫిర్యాదు చేశారు. అంతేందుకు వివేకా హత్య కేసును విచారించిన సీబీఐ అధికారి రాంసింగ్ మీదే కేసు నమోదు చెయ్యడం కూడా అనేక డౌట్స్ ను రైజ్ చేస్తోంది. ఈ ఘటనలన్నీ చూస్తుంటే చెయిన్-లింక్ ఫెనామెనన్ పద్ధతిలో డెడ్లీ సైకిల్ ఆఫ్ ఎవిడెన్స్ ఎలిమినేషన్‌కు పాల్పడుతున్నారని టీడీపీ ఆరోపిస్తోంది. మరి ఇందులో ఎంత నిజమన్నది దర్యాప్తు సంస్థలే తేల్చాయి.

# ముమ్మరంగా వాహనాల తనిఖీలు.



ఆంధ్ర ప్రగతి మహానంది సెప్టెంబర్ 14:
మహానంది మండలం గాజులపల్లె గ్రామ పరిధిలోని బోయలకుంట్ల మెట్ట వద్ద మహానంది ఎస్సై ఎన్ .రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో సరైన ధృవపత్రాలు, హెల్మెట్ లేని 15 మంది వాహనదారులకు జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రతి ఒక్కరు వాహనాలతో బయటకు వెళ్లేటప్పుడు, వాహనానికి సంబంధించిన ధ్రువ పత్రాలు, లైసెన్స్, ఉండాలని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని వాహనదారులను హెచ్చరించారు. సురక్షిత ప్రయాణానికి ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, చాలామంది ద్విచక్ర వాహన చోదకులు హెల్మెట్ ధరించని, కారణంగానే రోడ్డు ప్రమాదాల్లో మృత్యువాత పడుతున్నారని తెలిపారు. తలకు తీవ్రగాయాలు పాలై చికిత్స అందక ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. ట్రిపుల్ రైడింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, మైనర్లు డ్రైవింగ్ చేయటం, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయటం, తదితర నేరాల నుంచి దూరంగా ఉండాలని తెలిపారు. చట్టానికి అనుగుణంగా ప్రవర్తిస్తూ క్రమశిక్షణతో మెలగాలన్నారు. హెల్మెట్ తప్పనిసరి నిబంధన పకడ్బందీగా అమలు చేస్తున్నట్లు చెప్పారు. నిబంధన ఉల్లంఘించే వారికి జరిమానాలు విధిస్తున్నామన్నారు. వాహనదారులందరూ హెల్మెట్ తప్పనిసరిగా ధరిస్తూ, పోలీస్ శాఖ అమలు చేస్తున్న నియమ నిబంధనలను ప్రతి ఒక్కరూ తూచా తప్పకుండా పాటించాలని కోరారు.

# సీతారాం ఏచూరికి తుది వీడ్కోలు
## దేశం గొప్ప నాయకుడిని కోల్పోయిందని
## తెలుగు రాష్ట్రాల నేతల ఆవేదన

దిల్లీ: సెప్టెంబర్ 14ఆంధ్ర ప్రగతి :
అనారోగ్యంతో కన్నుమూసిన సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరికి తెలుగురాష్ట్రాలకు చెందిన వామపక్ష పార్టీలు, ఇతర పార్టీలకు చెందిన నేతలు అంతిమ వీడ్కోలు పలికారు. సీపీఎం ఏపీ కార్యదర్శి వి.శ్రీనివాసరావు, పొలిట్‌బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు, మాజీ కార్యదర్శి పి.మధు, సీనియర్ నాయకులు పుణ్యవతి, హేమలత, ఆర్.అరుణ్‌కుమార్, వై.వెంకటేశ్వరరావు, వి.ఉమామహేశ్వరరావు, వి.కృష్ణయ్య, తెలంగాణ నుంచి ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, సీనియర్ నాయకులు చెరుపల్లి సీతారాములు, బి.వెంకట్, ఎస్.వీరయ్య, జూలకంటి రంగారెడ్డి, టి.సాగర్, జాన్‌వెస్లీ, డీజీ నరసింహారావులు జోహార్లు అర్పించారు. అలాగే భాజపా ఎమ్మెల్యే, కేంద్రమాజీ మంత్రి సుజనాచౌదరి శనివారం ఉదయమే సీతారాం ఏచూరి నివాసానికి వెళ్లి ఆయన పార్థివదేహం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. ఇక్కడి ఏకేజీ భవన్‌లో సామాజిక కార్యకర్త బెజవాడ విల్సన్, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ, వైకాపా ఎంపీ విజయసాయిరెడ్డి, బీఆర్ఎంసీ కేఆర్ సురేష్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చింతామోహన్, జేడీశీలంలు సీతారాం ఏచూరి పార్థివదేహం వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి దివంగత నాయకుడికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. దేశం గొప్ప నాయకుడిని కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పి.మధు మాట్లాడుతూ సంక్లిష్ట సమయంలో సీతారాం ఏచూరి కన్నుమూయడం పార్టీకి తీరని లోటని అన్నారు. తెలంగాణ కార్యదర్శి తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ 2025 ఏప్రిల్‌లో చెన్నైలో జరుగబోయే పార్టీ 24వ మహాసభలో ప్రస్తుత పరిస్థితులను చర్చించి, ప్రత్యామ్నాయ విధానాల రూపకల్పనకు ప్రయత్నిస్తున్న సమయంలో పార్టీ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మరణించడం పార్టీకి పెద్ద దెబ్బ అన్నారు.



# రాయితీపై విక్రయించడంతో ఉల్లి ధరలు దిగొచ్చాయి: కేంద్రం

దిల్లీ: సెప్టెంబర్ 14ఆంధ్ర ప్రగతి :
ఉల్లిని రాయితీపై విక్రయించడం వల్ల ప్రధాన నగరాలలో ధరలు గణనీయంగా తగ్గాయని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. సెప్టెంబర్ 5 నుంచి కేంద్రం పలు నగరాల్లో ఉల్లిని కిలో రూ.35కి సబ్సిడీపై విక్రయిస్తోంది. దీంతో సెప్టెంబర్ 5 నుంచి సెప్టెంబర్ 13 వరకు ఢిల్లీలో ఉల్లి ధర రూ.60 నుంచి రూ.55కి, ముంబైలో రూ.61 నుంచి రూ.56కు, చెన్నైలో రూ.65 నుంచి రూ.58కి దిగొచ్చినట్టు వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ వెల్లడించింది. నేషనల్ కోఆపరేటివ్ కన్స్యూమర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఎన్‌సీసీఎఫ్),



నేషనల్ అగ్రికల్చరల్ కోఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (నాఫెడ్) ఆధ్వర్యంలో ఔట్‌లెట్లు, మొబైల్ వ్యాన్ల ద్వారా రిటైల్ వినియోగదారులకు ఢిల్లీ, ముంబైలలో సబ్సిడీ ఉల్లిని విక్రయించారు. చెన్నై, కోల్‌కతా, పాట్నా, రాంచీ, భువనేశ్వర్, గౌహతిలలోనూ ఔట్‌లెట్లు ప్రారంభించారు. ఇ-కామర్స్ ప్లాట్‌ఫామ్స్, కేంద్రీయ భండార్, సఫాల్ ఔట్‌లెట్లలో విక్రయిస్తుండటంతో ఉల్లి ధరలు అందుబాటులో ఉన్నాయని కేంద్రం ప్రకటించింది. ఉల్లిపై ఎగుమతి సుంకాన్ని కేంద్ర ప్రభుత్వం 40 శాతం నుంచి 20 శాతానికి తగ్గించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో జులై నాటికి భారత్ 2.6 లక్షల టన్నుల ఉల్లిని ఎగుమతి చేసింది. గత ఆర్థిక సంవత్సరంలో 16.07 లక్షల టన్నుల ఉల్లిని ఎగుమతి చేసింది.

# వారసత్వ రాజకీయాలే పెనుశాపం

## అందమైన జమ్మూకశ్మీర్‌ను దారుణంగా దెబ్బతీశాయి
## ఇక్కడి ప్రజల భవిష్యత్తును నాశనం చేశాయి
## మేము కేంద్రంలో అధికారంలోకి వచ్చాక పరిస్థితి మారింది
## జమ్మూకశ్మీర్ ఎన్నికల ప్రచార సభలో మోదీ



జమ్మూ: సెప్టెంబర్ 14ఆంధ్ర ప్రగతి :
జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదం చివరి శ్వాస పీల్చుకుంటోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. ప్రకృతి సౌందర్యానికి మారుపేరైన జమ్మూకశ్మీర్‌ను ఇక్కడి వారసత్వ రాజకీయాలు దారుణంగా దెబ్బతీశాయని, పెనుశాపంగా మారి ప్రజల భవిష్యత్తును నాశనం చేశాయని మండిపడ్డారు. వారసత్వ రాజకీయ పార్టీలు సొంత బిడ్డల సంక్షేమమే తప్ప ప్రజల బాగోగులు ఏనాడూ పట్టించుకోలేదని ధ్వజమెత్తారు. నూతన నాయకత్వాన్ని పైకి ఎదగనివ్వలేదని ఆరోపించారు.

వారసత్వ రాజకీయాలకు పోటీగా నూతన నాయకత్వాన్ని ప్రవేశపెడుతున్నామని వెల్లడించారు. 2014లో తాము కేంద్రంలో అధికారంలోకి రాగానే ఇక్కడ నాయకత్వ నిర్మాణంపై దృష్టి పెట్టామన్నారు. శనివారం జమ్మూ ప్రాంతంలోని దోడా జిల్లాలో భారీ ఎన్నికల ప్రచార సభలో ప్రధాని మోదీ ప్రసంగించారు. రాబోయయే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను అద్భుతమైన మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.

నేషనల్ కాన్ఫరెన్స్, పీపుల్స్ డెమొక్రటిక్ పార్టీ, కాంగ్రెస్ లాంటి పార్టీలు మళ్లీ అధికారంలోకి వస్తే అధోగతేనని తేల్చిచెప్పారు. జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరిస్తామని మరోసారి హామీ ఇచ్చారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి జమ్మూకశ్మీర్ విదేశీ శక్తులకు టార్గెట్‌గా మారిందన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలు ఈ ప్రాంత భవిష్యత్తును నిర్దేశించబోతున్నాయని స్పష్టంచేశారు. గత నాలుగు దశాబ్దాల్లో దోడా జిల్లాలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మొట్టమొదటి ప్రధాని నరేంద్ర మోదీ కావడం విశేషం. సభలో ఆయన ఇంకా ఏం మాట్లాడారంటే...

### యువ నాయకత్వానికి పెద్దపీట వేశాం

"ఉగ్రవాద భూతం వల్ల జమ్మూకశ్మీర్ యు వత తీవ్రంగా నష్టపోయారు. ఇక్క డ అధికారం వెలగబెట్టిన పార్టీలు ప్రజలను తప్పు దోవ పట్టిస్తూ కుటుంబ స్వామ్యాన్ని పెంచి పోషించాయి. యు వతను రాజకీయాల్లో ప్రోత్సహించలే దు. 2000 సంవత్సరం నుంచి పంచా యతీ ఎన్నికలు నిర్వహించలేదు. 2014 తర్వాత బ్లాక్ డెవలప్‌మెంట్ కౌన్సిల్, జిల్లా డెవలప్‌మెంట్ కౌన్సిల్ ఎన్నికలు జరగలేదు. మేము అధికారంలోకి వ చ్చాక ఆయా ఎన్నికలు నిర్వహించాం. యువ నాయకత్వానికి పెద్దపీట వేశాం.


### వెండితెరపై మళ్లీ జమ్మూకశ్మీర్ అందాలు

ఉగ్రవాద బాధితురాలు షగున్ పరిహార్‌కు అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ టిక్కెట్ కేటాయించాం. ఉగ్రవాదాన్ని పూర్తిగా పెకిలించాలన్న మా అంకితభావానికి ఇదొక ఉదాహరణ. 2018 నవంబర్‌లో షగున్ తండ్రిని, బంధువును ఉగ్రవాదులు కాల్చిచంపారు. జమ్మూకశ్మీర్‌ను ఉగ్రవాద రహితంగా, పర్యాటకుల స్వర్గధామంగా మార్చాలన్నదే మా లక్ష్యం. అంతర్జాతీయ సినిమా షూటింగ్‌లు ఇక్కడ జరిగే పరిస్థితి రావాలి. వెండితెరపై జమ్మూకశ్మీర్ అందాలు మళ్లీ కనిపించేలా చర్యలు తీసుకుంటున్నాం.

కాంగ్రెస్, నేషనల్ కాన్ఫరెన్స్, పీడీపీ ఎన్నికల మేనిఫెస్టో, బీజేపీ హామీల మధ్య తేడాలను ప్రజలు గమనించాలి. ఆర్టికల్ 370ను మళ్లీ తీసుకొస్తామని ఆ మూడు పార్టీలు చెబుతున్నాయి. అంటే ప్రజల హక్కులను మళ్లీ దోచుకుంటారట! అని శామ్ పిట్రోడాను ప్రశ్నించినందుకు గదిలో బంధించి దారుణంగా కొట్టారు. ఇలా చేయడం మన దేశ గౌరవాన్ని పెంచుతుందా? కాంగ్రెస్ రాజకుటుంబం అత్యంత అవినీతిమయమైన కుటుంబం. వారసత్వ రాజకీయాలు చేస్తున్న ఆ కుటుంబం పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. లోక్‌సభ ఎన్నికల్లో ఇండియా కూటమికి మరో 20 సీట్లు వచ్చి ఉంటే బీజేపీ నేతలను జైలుకు పంపించేవాళ్లమని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు. అంటే వారి ఎజెండా అదేనా? మమ్మల్ని జైల్లో పెట్టడానికే కాంగ్రెస్‌కు అధికారం కావాలా? ప్రజల సంక్షేమం, అభివృద్ధికి అక్కర్లేదా?" అని ప్రశ్నించారు.

# విజయసాయిరెడ్డివి దిగజారుడు రాజకీయాలు
## : గంటా శ్రీనివాస్

విశాఖ సెప్టెంబర్ 14ఆంధ్ర ప్రగతి :
ఏపీ వైసీపీ రాజ్యసభకు చెందిన ఇద్దరు ఎంపీలు మోపిదేవి వెంకటరమణ, బీద మస్తాన్ రావు టీడీపీలో చేరిన విషయం తెలిసిందే. అలాగే రాష్ట్రంలో చాలా మంది వైసీపీ నేతలు సైకిల్ తీర్థం పుచ్చుకుంటున్నారు. మరోవైపు విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటు పరం కాబోతోందని ప్రచారం జరుగుతోంది. దీంతో పార్టీ ఫిరాయింపులు, స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అంశాలపై వైసీపీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి స్పందించారు. పార్టీ మారిన ఎంపీలు, విశాఖకు చెందిన పార్లమెంట్ సభ్యులు, ఎమ్మెల్యేలు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ట్వీట్ చేశారు. అయితే ఈ ట్వీట్‌కు టీడీపీ ఎమ్మెల్యే గంటా శ్రీనివాస్ రావు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. గతంలో స్టీల్‌ప్లాంట్ కోసం తాను రాజీనామా చేశామని గుర్తు చేశారు. అప్పుడు విజయసాయిరెడ్డి ఎందుకు రాజీనామా చేయలేదని ప్రశ్నించారు. %జూ% ఎంపీలు రాజీనామా చేస్తే పరిస్థితి మరోలా ఉండేదని తెలిపారు. అప్పుడు వైసీపీ ఎంపీలు రాజీనామాలు చేయకుండా ఇప్పుడు డిమాండ్ చేయడం సరికాదన్నారు. విజయసాయికి ప్రతిది రాజకీయం చేయడం అలవాటని గంటా శ్రీనివాసరావు ఎద్దేవా చేశారు.





## వైసీపీ ఎమ్మెల్సీలు తలశిల రఘురాం, లేళ్ల అప్పిరెడ్డికి నోటీసులు
# టీడీపీ కార్యాలయంపై దాడి కేసు

ఆంధ్రప్రభ అమరావతి సెప్టెంబర్ 14 :
వైసీపీ ఎమ్మెల్సీలు తలశిల రఘురాం, లేళ్ల అప్పిరెడ్డికి మంగళగిరి రూరల్ పోలీసులు నోటీసులు జారీ చేశారు. మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్ కు రావాలని నోటీసుల్లో స్పష్టం చేశారు. టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో వైసీపీ నేతలు ఆరోపణలు ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే. వైసీపీ నేతలు అరెస్ట్ భయంతో సుప్రీంకోర్టులో ముందస్తు బెయిల్ తెచ్చుకున్నారు. ఈ నేపథ్యంలో, 41ఏ సెక్షన్ కింద నోటీసులు ఇచ్చిన పోలీసులు... ఈ మధ్యాహ్నం విచారణకు రావాలని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు ఉత్తర్వుల నేపథ్యంలో, వైసీపీ నేతలు తమ పాస్ పోర్టులను మంగళగిరి రూరల్ పీఎస్ లో అందజేయనున్నారు.

